**యేసుక్రీస్తు అందరికీ ప్రభువు** అపొ॥కా॥

*CHRISTAVANAADU Telugu Fortnightly Circulated in Andhra Pradesh*


*17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION, BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40*

*RNI APTEL /2006/17980*
*e-mail : christavanaadu1@yahoo.co.in.*

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం | సంపుటి : 1 | సంచిక : 17 | ఎడిటర్ : **వై. కనకరాజు** | 2007 ఏప్రిల్ 16-30 | పేజీలు : 8 | వెల : రూ. 5/-




ప్రియమైన దేవుని వారలారా!

రక్షకుడు అనుమాట యేసు అను పదానికి ప్రతిరూపకమని పరిశుద్ధగ్రంథమైన బైబిల్ తెలియజేస్తుంది. ప్రభువైన యేసు క్రీస్తును రక్షకుడని క్రైస్తవులు విశ్వసిస్తారనుటలో ఎటువంటి సందేహమునులేదు. రక్షకుడు అనిపించుకొనుటకు లోకంలో ఎవరికైనా ఎన్నో అర్హతలు ఉంటేనేగాని నమ్మం. కాబట్టి మనం ఎవర్నైనా రక్షకునిగా అంగీకరించాలంటే ఆయా అర్హతలున్నవా లేవా అని పరిశీలించి చూస్తాం. ఉంటే నమ్ముతాం... లేకపోతే తృణీకరించుటకు సందేహించం! ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చియు ఆయన రక్షకుడని బైబిలు ప్రకటించుటను గూర్చియు కొంతైనా పరిశీలించి వివరించుటయే ఈ వ్యాసము ఖ్యోద్దేశము. మీరును మీ మీ అభిప్రాయాలను తెలపాలని ఆశిస్తున్నాం.

యేసు అను మాటకు అర్థం రక్షకుడని బైబిలునందు చూస్తాం. దాని వివరణ కూడా అక్కడే గలదు. అదేదనగా...

**✶ తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు(రక్షకుడని) అను పేరు పెట్టుదువనెను.**

పరిశుద్ధాత్మ వలన గర్భవతియైన కన్యమరియకు ఆ పేరును గూర్చి దేవదూతచే చెప్పబడినట్లును, అందువలన ఆమె తనకు జన్మించిన శిశువుకు యేసు అను పేరు పెట్టినట్లును మనం బైబిలునందు చూస్తాం. యేసు అనగా రక్షకుడని, తనవారిని వారి పాపాలనుండి రక్షించేవాడని తెలుసుకున్నాం. యేసు పాపాలనుండి మాత్రమే రక్షించువారా! లేక అన్నివిధాలా మానవులను రక్షింప సమర్థులా అని లేఖనాలను (బైబిలును) పరిశోధిస్తే ఆయన అన్నివిధాలా రక్షింప

**2లో...**

## కేసుల విచారణలో నిర్లిప్తత తగదు : హైకోర్టు



క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్ : మిస్సింగ్ ట్రాఫికింగ్ కేసుల్లో పోలీసులు తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించడం లేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ట్రాఫికింగ్ బాధితులు ఎక్కడెక్కడ వున్నా రు? వారి పునరావాసానికి తీసుకుంటున్న కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని డిజిపి ఎం.ఎ. బాసిత్‌ను ఆదేశించింది.

మిస్సింగ్ కేసులకు సంబంధించి తమకందిన రెండు లేఖలను ప్రజాప్రయోజన వ్యాజ్యాలుగా హైకోర్టు స్వీక రించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డిలతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారించింది. ఈ కేసులో కోర్టు నియమించిన అమెరికన్ క్యూరీ శ్రీ రామగిరి రామచంద్రరావు తన సుదీర్ఘవాదనలను వినిపించారు. ప్రభుత్వం తరపున ప్రత్యేక న్యాయవాది ఎ.సత్యప్రసాద్ తన వాదనలను వినిపించారు. ట్రాఫికింగ్ నియంత్రణకు వివిధ రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు.

వాదనలు పూర్తయ్యాక ఈ కేసులో పూర్తిస్థాయి కౌంటర్ దాఖలు చేయాలని డిజిపిని ఆదేశిస్తూ న్యాయమూర్తులు కేసును ఏప్రిల్ 26కు వాయిదావేశారు.

## ధరలు తగ్గుతాయ్...!!

నిత్యావసర సరుకుల ధరలు గణనీయంగా తగ్గిస్తామని ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు వ్యవసాయ భూముల స్వాధీనంపై వివాదాలను పరిష్కరిస్తామని ప్రధాని డా॥మన్మోహన్‌సింగ్ ప్రకటించారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ముగిస్తూ ఈ మాటలన్నారు. ధరల పెరుగుదల కారణంగా ఇటీవల పంజాబ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయం పాలైన నేపథ్యంలో అభివృద్ధి సాధిస్తూనే ద్రవ్యోల్బణం అదుపు, దారిద్ర్య నిర్మూలన, నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి వుందని ఆయన అన్నారు. నిత్యావసర సరుకులపై ఆర్థికమంత్రి పి.చిదంబరం దిగుమతి సుంకాన్ని తగ్గించిన కారణంగా ద్రవ్యోల్బణం తగ్గించడానికి అవకాశముందని ఆయన చెప్పారు. పప్పుధాన్యాలు, వంటనూనెలు ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం ఒక వ్యూహాన్ని రూపొందిస్తుందని ప్రధాని స్పష్టంచేశారు.

## అక్రిడిటేషన్‌ల రెన్యువల్‌కు ఆదేశాలివ్వాలి

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్ : జిల్లాలలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ల రెన్యువల్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. జిల్లా అక్రిడిటేషన్ కమిటీలు లేకపోవడం వల్ల అక్రిడిటేషన్ల రెన్యువల్‌లో జాప్యం జరగడం, కొత్తవారికి అక్రిడిటేషన్లు ఇవ్వకపోవడం పట్ల మార్చి 4న హైదరాబాద్‌లో సమావేశమైన ఎపియు డబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. రాష్ట్ర స్థాయి అక్రిడి టేషన్ కమిటీ ఏర్పాటులో కూడా జాప్యం జరగడం పట్ల ఎపియు డబ్ల్యుజె నిరసన వ్యక్తం చేసింది.

టివి-9 విలేకరి చంద్రకాంత్, కెమెరామేన్ రాంరెడ్డిపై ఎంఎన్‌ఆర్ మెడికల్ కాలేజీ డైరెక్టర్లు, సిబ్బంది జరిపిన దాడిని కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. కళాశాల యాజమాన్యంపై జర్నలిస్టులు ఇచ్చిన ఫిర్యాదుపై సరిగా స్పందించని స్థానిక పోలీసులు యాజమాన్యం ఫిర్యాదు ఆధారంగా టివి-9 బృందంపై మాత్రం వెంటనే కేసుపెట్టడం పట్ల ఎపియుడబ్ల్యుజె ఆశ్చర్యం వ్యక్తంచేసింది. ఈ కేసు విచారణను డిఐజి ర్యాంక్ అధికారికి అప్పగించాలని ఎపియు డబ్ల్యుజె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ప్రభుత్వం అనాలోచితంగా జారీచేసి, జర్నలిస్టుల ఆగ్రహా వేశాలకు జడిసి వెంటనే ఉపసంహరించుకున్న వివాదాస్పద జీవో 938పై కార్యవర్గం సమగ్రంగా చర్చించింది. ఈ జీవో పత్రికా స్వేచ్ఛకు పూర్తిగా భంగకరమని, ఇటువంటి జీవోలు తెస్తే జర్నలిస్టుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తోందని కార్యవర్గం స్పష్టం చేసింది.

సంస్థాగత వ్యవహారాలపై కార్యవర్గం సవివరంగా చర్చించింది. జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించాల్సిన గడువు పూర్తయిన నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం, అనంతపురం, తూర్పుగోదావరి జిల్లాలకు మార్చి నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాలని కార్యవర్గం సూచించింది. వరంగల్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో యూనియన్ ప్రాంతీయ సదస్సులను నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది.

యూనియన్ స్వర్ణోత్సవాలను త్వరలో వైభవంగా ప్రారంభిస్తామని ఎపియుడబ్ల్యుజె అధ్యక్షుడు అమర్‌నాథ్, ప్రధాన కార్యదర్శి డి.అమర్, కార్యవర్గ సభ్యులకు తెలిపారు. ప్రభుత్వ జర్నలిస్టు, జర్నలిస్టు ఉద్యమ నిర్మాత ఎం.చలపతిరావు విగ్రహాన్ని జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీలో ఏర్పాటుచేయడంతో స్వర్ణోత్సవాలు ప్రారంభమవుతాయని, విగ్రహాన్ని తయారు చేయడం జరుగుతోందని అమర్ తెలిపారు.

ఐజెయు సెక్రటరీ జనరల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల సిర్‌సాలో ముగిసిన ఐజెయు ప్లీనరీ తీసుకున్న నిర్ణయాల గురించి వివరించారు.

వేజ్‌బోర్డు ముందు ఐజెయు డిమాండ్లతో కూడిన నివేదికను ఉంచడం, పత్రికా రంగంలో కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలన్న డిమాండ్, ఇతర సమస్యల పరిష్కారానికి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఐజెయు నూతన కార్యర్గం మార్చి 25, 26 తేదీలలో పాండిచ్చేరిలో సమావేశమవుతుందని ఆయన చెప్పారు.

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం - కీర్తన**

*(మొదటి పేజీ తరువాయి...)*

సమర్థులేయని సులువుగానే గ్రహించవచ్చుసుమా!

**★ దేవోక్తులు యూదుల పరము చేయబడెనని**

బైబిలునందు కనబడ్తుంది. సువార్తలో ఒక చోట యేసుక్రీస్తు ఒక పాపిని క్షమిస్తే ఆనాటి నండితులు, శాస్త్రులు ఆయనను ఖండిస్తూ.... పాపాలను తీసివేయు అధికారం దేవునికి మాత్రమే ఉందని ఆయనతోచెప్తూ నీవలా అనుటవల్ల నిన్ను నీవే దేవునితో సమానునిగా చేసుకొని దేవదూషణ చేయుచున్నావని ఆయనను తప్పుపట్టుటకు యత్నం చేసినట్లును లేఖనాలు కనబరుస్తున్నాయి. వారి మాటల్లోను ఒక సత్యం మనల్ని కూడా ఒప్పింపజేస్తుంది. అదేదనగా పాపాల్ని క్షమించుటకు అధికారం ఒక దేవునికి మాత్రమే ఉందని, తనను విభేదించిన శాస్త్రులను ప్రభువేమన్నారో చూద్దాం...

**★ అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి (యేసు అలా పిలవబడ్డారు) అధికారం కలదని మీరు తెలుసుకొనవలెను.**




లేఖనాలను కలిగియున్న శాస్త్రులును పరిసయ్యులును వాటినే సరిగా పరిశోధించక పోవుటవలననే వారుఅందున్న క్రీస్తును ఎరుగని వారుగా వున్నారని ఆనాడే యేసుక్రీస్తు వారితో పలికినట్లు బైబిల్‌లో వ్రాయబడినది. వారు ఆయనను ఆచార ప్రకారం రాళ్ళతో కొట్టుదమని చెప్పినప్పుడు ఆయన వారితో...

**★ నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు తండ్రి (దేవుడు) ప్రతిష్ఠ చేసి ఈలోకం లోకి పంపినవారితో - నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా?...**

అని ప్రశ్నించెను.

ప్రియులారా! అంత ఖచ్చితంగా ఆయన ఆనాడే తనను విభేదించు వారిని ప్రశ్నించినటుల అనేక వచనాలు బైబిల్‌లో చూస్తాము. ఆనాటి నుండి ఈనాటివరకు చరిత్రలో సంచలనాలకు మారు పేరే మన ప్రభువైన యేసుక్రీస్తని తెలియనిదెవ్వరికి? ఆలోచించండి! యేసుక్రీస్తుని 'రక్షకుడు' అని వర్ణించుటకు గల కారణాలెన్నో వున్నను కొన్నిటిని టూకీగా తెలుసుకుందాం! మనం ఎవర్నైనా రక్షకుడు అని నమ్మాలంటే కనీసం వుండవలసిన అర్హతలుగా పరిగణింపబడే వాటిలో (1) బలవంతుడై వుండాలి. (2) నిత్యము జీవించువాడై వుండాలి. (3) తండ్రి, తల్లి లక్షణాలు సంపూర్ణంగా కలిగి వుండాలి. (4) ఆరోగ్య ప్రదాతై వుండాలి. (5) మన మనసెరిగినవాడై వుండాలి. (6) అందరిని సమదృష్టితో చూచువాడైవుండాలి. (7) అంతటా అన్నిటా వుండువాడై ఆశ్చర్యకారకుడవాలి. (8) ఆలోచనలకే కర్త ఆయనై వుండాలి. (9) సమాధానమివ్వగలవాడై వుండాలి.

పై వన్నియు రక్షకుడు అనే వారికి వుండవలసిన లక్షణాలలో కనీసం వుండవలసిన అర్హతలుగా మనం భావించవచ్చును. మన ప్రభువైన యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలోను సువార్త యానములోను పై లక్షణాలన్నియును సంపూర్ణంగా కనబర్చినట్లు గోచరించనిదెవ్వరికి! ఆలోచించండి. పైన చెప్పబడిన ప్రతీ విషయంలోను సంపూర్ణత అగుపరచినట్లు బైబిల్లో ప్రస్ఫుటంగా చూస్తాం. లోకంలో ఎందరున్ననూ అందు ప్రభువైన యేసుక్రీస్తుకున్న స్థానం ప్రత్యేకమైనదని మనకు తెలును. దైవత్వం యొక్క సర్వపరిపూర్ణతను మానవత్వంలో చూపిన మహా మనిషి ఆయన. ఆయనపై ఎవరెన్ని విమర్శలు చేసినను అవన్నియును దూదిపింజల్లా ఎగిరిపోవుట మనం చూసస్తానేవున్నాం, చూసస్తానే ఉంటాం ముందుముందు. ఆయన పై వచ్చిన విమర్శలు వేరెవ్వరిపైనా రాలేదని మనకు తెలుసు. ఆయన అత్యున్నతంగా జీవించుటవలననే గదా అవన్నియు నిలువలేక పోయాయి. మన జీవితాలపై ఏవైనా విమర్శలొస్తే మన పరిస్థితేంటి? ఒకసారి మనల్నిమనమే పరీక్షించుకుందాం! దేవుని ఎదుట క్షమించమంటూ ప్రార్థించి సరిచేసుకుందాం- ఆమెన్.

# బడ్జెట్‌ను విశ్లేషించేవిగా పత్రికలుండాలి: స్పీకర్ సురేష్‌రెడ్డి

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్ : ప్రభుత్వ పనితీరుకు, విధానాలకు అద్దం పట్టే బడ్జెట్ విశేషాలు నిశితంగా పరిశీలించిన ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని శాసనసభ స్పీకర్ కె.ఆర్.సురేష్‌రెడ్డి స్పష్టంచేశారు. అధికార పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలుకు బడ్జెట్‌లో ఏ మేరకు కేటాయింపులు జరిగాయన్న విషయాన్ని సమగ్రంగా విశ్లేషించి ప్రజలకు అవగాహన కల్గించాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ అసెంబ్లీ మీడియా అడ్వయిజర్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బడ్జెట్ రిపోర్టింగ్ అనే అంశంపై ఫిబ్రవరి 20న శాసనసభ కమిటీ బడ్జెట్‌పై పత్రికల సహకారం అవసరమని వారు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. బడ్జెట్‌పై శాసనసభ్యులకు ప్రచార మాధ్యమాల నుంచి సూచనలు చేస్తూ మార్గదర్శకంగా నిలవాలని సురేష్ రెడ్డి కోరారు. రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 2007-08 ఆర్థిక సంవత్సరంలోనికి ఆర్థిక మంత్రి కె.రోశయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని కీలకమైన అంశాలను గుర్తించి వివరణ ఇచ్చారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ డి.అమర్ అధ్యక్షత జరిగిన ఈ గోష్టిలో శాసనసభ మాజీ కార్యదర్శి ఇ.సదాశివరెడ్డి ఐజెయు సెక్రటరీ జనరల్, విశాలాంధ్ర రెసిడెంట్ ఎడిటర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ నగేష్‌కుమార్, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎ.సురేష్‌కుమార్, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

**పత్రికాస్వేచ్ఛకు భంగం జీవో 938 :**

హైదరాబాద్, వైశాఖి ప్రతినిధి : పత్రికా స్వాతంత్రానికి విఘాతం కలిగిస్తూ ఫిబ్రవరి 20వ తేదీన జీవోనెంబర్ 938ని జారీచేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా పత్రికలు, ప్రసార సాధనాల్లో వచ్చే కథనాలపై పరువు నష్టం కింద క్రిమినల్ కేసులు బనాయించే అధికారాన్ని సమాచార శాఖ ప్రత్యేక కమిటీకి కట్టబెడుతూ జారీచేసిన ఈ ఉత్తర్వులు పత్రికా స్వాతంత్ర్యానికి విఘాతం కల్గించడమేనని పేర్కొంది. ఉత్తర్వులను ఫిబ్రవరి 23న ఉపసంహరించుకోవడాన్ని యూనియన్ ఆహ్వానించింది. ఐజెయు సెక్రటరీ జనరల్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎపియుడబ్ల్యుజె అధ్యక్షుడు కె.అమర్‌నాథ్, ప్రధాన కార్యదర్శి డి.అమర్, కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, కోశాధికారి ఎం.ఎ.మాజిద్, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎ.సురేష్‌కుమార్, హెచ్‌యుజె అధ్యక్షుడు కె.సుధాకర్‌రెడ్డి తదితరులతో కూడిన ఒక ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి డా॥వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఇటీవల సచివాలయంలో కలుసుకుని ఒక మెమోరాండం అందజేసింది. పత్రికలపై ఇలాంటి దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని వర్గాల సహకారంతో పోరాటాలను నిర్వహిస్తామని ప్రతినిధి బృందం స్పష్టంచేసింది. గతంలో ఇలాంటి దాడియత్నాలు జరిగినపుడు సమర్థవంతంగా పాత్రికేయరంగంలో త్రిప్పికొట్టిన విషయాన్ని ఆ విజ్ఞాపన పత్రంలో పేర్కొంది. మీడియాపై నియంత్రణలను ప్రతిఘటిస్తామని పునరుద్ఘాటించింది. ఈ జీవో జర్నలిస్టుల గొంతులపై కత్తిపెట్టడం లాంటిదని విమర్శించారు.

రాష్ట్రప్రభుత్వం జారీచేసిన జీవో 938 చాలా అభ్యంతరకరమని ఐజెయు సెక్రటరీ జనరల్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మీడియా వాచ్‌ను ఏర్పాటుచేయడం సబబుకాదన్నారు. వెంటనే ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను హరించే యత్నాలను జర్నలిస్టులు పౌరసమాజం, ప్రజాస్వామ్యవాదులు ఎవరూ కూడా సమర్థించరని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తాముచేసిన డిమాండ్లను ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంగీకరించారని ఆయన తెలిపారు.

# ఎయిడ్స్ రోగులకు సంరక్షణ కేంద్రాలు

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్ : రాష్ట్రంలో హెచ్ఐవి బాధితుల సహాయార్థం సంరక్షణ (కేర్ అండ్ సపోర్ట్ సెంటర్లు) కేంద్రాల సంఖ్యను పెంచనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కె.రోశయ్య పేర్కొన్నారు. ఇటీవల ప్లాన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎవేర్‌నెస్ ప్యాకేజీ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రోశయ్య మాట్లాడుతూ హెచ్ఐవి బారినపడిన వారు మానసికంగా కృంగిపోతున్నారనీ, వారిని ఆదుకునేవారు లేకుండా పోతున్నారని తెలిపారు. అలాంటి వారికి సాయం అందించడానికి కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ల సంఖ్యను పెంచుతున్నట్లు తెలిపారు. పబ్లిక్, ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో 25 నుంచి 30 సంస్థల్ని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం స్థలం, కొంత ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు.

వశిష్ట
యూనివర్సల్ మ్యారేజెస్
క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల
కన్వర్టెడ్ క్రిస్టియన్స్
సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
|---|---|
| 1-9-286/2, | 2-5-305/ఐబబి లేన్, |
| బస్టాప్ దగ్గర, | నక్కలగుట్ట, హనుమకొండ, |
| రామనగర్ గుండు, | వరంగల్-506001, |
| హైదరాబాద్-500044 | ఫోన్:0870-3209080 |
| ఫోన్:040-27074090, | 9394608090, |
| 9393608090, 9247802007 | 93463 57360 |

ఉచితం!
'ప్రభువునందు నిద్రించిరి'
క్లుప్తంగా వ్రాసిపంపిన మరణవార్తల ప్రచురణ
ఉచితం... చందాదారులకు మాత్రమే
ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588

శుభవార్త
పదిమందిని చందాదారులుగా చేర్పించండి. ఒక సంవత్సరం పాటు 'క్రైస్తవనాడు'ను ఉచితంగా పొందండి.
ఎడిటర్‌ను సంప్రదించండి
9849134647

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 17 ఏప్రిల్ 16-30, 2007

☆ ☆ ☆

## ఆశ్చర్యకరం!

క్రైస్తవనాడు పత్రిక స్థాపించుటకు ప్రభువిచ్చిన అవకాశమే మా జీవితాలలో ఆశ్చర్యకరం! అదిమేమెన్నడునూ ఊహించనిదని మమ్మును బాగుగా ఎరిగిన వారికి విదితమే. ప్రభువు దృష్టిలో మేమేమైయున్నామో ఆలాగున ఉండుటకు మా జీవితాలలో అధిక ప్రాధాన్యతను ఇచ్చుటకు ఇష్టపడుతుంటాం. మొదటి సంవత్సరం ముగింపులోకి వస్తున్నాం. మరెన్నో సంవత్సరాలను దేవుడు మనముందుంచాడు. ఆ సంవత్సరాలలో కూడా పత్రికను మరింతగా ప్రభువుకు మహిమగా ఉండునట్లు మీ అందరి పరిచయభాగ్యం కలిగించిన దేవునికి స్తోత్రములు. అతి తక్కువ సమయంలో అతి ఎక్కువ ప్రాచుర్యం పొందిన పక్ష పత్రికగా క్రైస్తవనాడును తీర్చిదిద్ది నడిపిస్తున్న దేవునికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాము. ఆంధ్రా అంతటినుండి మాపై మీరు చూపిస్తున్న అపార ప్రేమ ఆశ్చర్యకరం అనిపిస్తుంది. ఇది ప్రభువు వలననే సాధ్యం దైవాశీర్వాదం దైవ చిత్తం లేనిదే మేమేమీ చేయలేని వారమేనని అనుక్షణం గుర్తుంచుకొంటున్నాము. మీరును మీమీ ప్రార్థనలయందు మమ్మును గుర్తుంచుకుంటున్నారని తెలిసి మన తరుపున ప్రభువుకి స్తోత్రాలు చెల్లిస్తున్నాము. రాబోవు రోజులలో కూడా మీ ఆదరాభిమానాలు ఈలాగున సాగునట్లు ఉండాలంటే మేమెంతో జాగ్రత్త కలిగి ఉండాలని భావిస్తున్నాం. పత్రికలో అనేక నూతన పోకడలు తీసుకురావాలని ఆశిస్తున్నాము. మీ సలహాలు కూడా మాకెంతో ప్రాముఖ్యం. మొదటికి ఇప్పటికి పత్రికలో అనేక మార్పులు మనందరి ఆధ్యాత్మిక, భౌతిక మేలు కొరకు తీసుకొచ్చాము. తగు సలహాలు సంప్రదింపులు అందిస్తూ మమ్ము ప్రోత్సాహపరుస్తున్న వారందరిని ఈ సమయంలో పేరు పేరునా గుర్తుంచుకుంటూ వారి కొరకు అనుదినం ప్రార్థిస్తున్నాము. 'క్రైస్తవనాడు' ద్వారా మమ్మల్ని అనేకులకు తెలియజేసిన ప్రభువు కృపను ఆద్యంతం నిలబెట్టుకొనుటకు మా శాయశక్తులా ప్రయత్నిస్తాము. మేము ఆ విధంగా ముందుకు సాగి ప్రభువిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనునట్లు మీరును మీ సంఘాలలో ప్రార్థించాలని ఆశిస్తున్నాము. పత్రిక ఏవిధంగా నడిస్తే బాగుంటుందో ప్రభువుకే తెలుసు. పచ్చిక గల చోట్లకు ఆయనే నడిపించుననే లేఖన ప్రకారం బిషప్ డా॥కె. జాన్‌పీటర్ వారిచే నడిపింపబడు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ చెంతకు ప్రభువు మమ్మును నడిపించిన విధానం బట్టి దేవునికి స్తోత్రములు.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9849134647**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

5

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

**ఈ శీర్షికలో ఎన్నో జ్ఞానయుక్తమైన సంగతులు మీరు గ్రహించి ఉంటారని తలుస్తున్నాం.**

మానవుని ఆలోచనలన్ని ఒకశాతం అయితే దేవుడు ఆలోచనలన్ని దానికి వంద రెట్లు అధికం. ఎందుకంటే మానవుడు దేవుడు సృష్టించిన సృష్టిని పరిశోధిస్తున్నాడు కాబట్టి, దేవుడు సృష్టిస్తేనే కదా మానవుని పరిశోధనలైన పరిశీలనలైనా. భూమిని గూర్చి మానవుడు తెలుసుకున్నది ఒక్క శాతమైతే దేవుడు తన "దివ్యజ్ఞాన గ్రంథమైన బైబిల్‌లో వందశాతం వ్రాయించారు. భూమి పండుతుంది అని అంటున్నారు ఎలా పండుతుంది? ఎందుకు పండుతుంది? ఎప్పుడు పండుతుంది? ఇలాంటి ఆలోచనలు శాస్త్రవేత్తలకురావు. ఒకవేల వచ్చినా అది ప్రకృతి ధర్మం అని అంటారు. మనకైతే (క్రైస్తవులకైతే) దేవుడు ఆశ్చర్యకరమైన అంశాలు గల "66" చిన్న చిన్న పుస్తకముల సంకలనాలు ఒకే ఒక చక్కనైన గ్రంథంగా మన దగ్గర ఉంచారు. దేవుడు తన ఉద్దేశ్యాన్ని ఆ గ్రంథంలో ఉంచి మనలను తెలుసుకొమ్మని చెప్పారు.

భూమి పండేది మనకోసమేనని మునుపటి సంచికలో చదివారు. గాని భూమిని ఇప్పటి కాలంలో చూచినట్లయితే పండకపోవటం దానివల్ల ఎంతోమంది రైతులు చనిపోవటం మనం వార్తాపత్రికల్లోను, టి.వి.లలోనూ చూస్తున్నాం. దేవుడు భూమికి సారం ఇచ్చారు కదా మరి పండుటలేదేమని మనం ఒకసారి ఆలోచిస్తే దానికి కారణం మనవేనని తెలుస్తుంది. దేవుడు భూమిని శపించి ఎప్పటినుండి పండదని చెప్తున్నారోనని బైబిల్‌ను చూస్తే....

**✶ అది ముండ్ల తుప్పలను గచ్చ పొదలను నీకు మొలిపించును.**

ఆదిలోనే దేవుని శాపాన్ని పరోక్షంగా మనిషి పొందేశాడు. ఆదాము, దేవుడు చెప్పిన మాటను వినకపోవుట వలనే శాపం వచ్చిందని మనకు అర్థమవుతుంది. మొదటిలోనే తప్పు జరిగింది. మరి ఇప్పుడు దేవుడు మాట వినకపోవుట వలననే కదా సారవంతమైన భూమి కూడా నిస్సారం అవుతుంది. మనం చేసిన తప్పుకి దేవుడు భూమికి శిక్షవేశారు. ఎందుకంటే మనం బ్రతుకుతుంది భూమి మీదే కాబట్టి. భూమి తన సారాన్ని మరలా పొందుతుందా అని ఆలోచిస్తే... మానవులకొచ్చే ప్రతి సందేహానికి దేవుడు చెప్పిన మాటగా ప్రతి విషయానికి బైబిల్‌లోనే పరిష్కారం ఉంటుందనుట అతిశయోక్తి కాదు.

**✶ మీరు నా(దేవుని) కట్టడలను బట్టి నడుచుకొని నా ఆజ్ఞలను ఆచరించి వాటిని అనుసరించి ప్రవర్తించిన యెడల 'మీ' వర్షకాలములలో మీకు వర్షమిచ్చెదను. 'మీ' భూమి పంటలనిచ్చును. 'మీ' పొలముల చెట్లు ఫలించును.**

మనం ఆయన కట్టడలను బట్టి నడిచి ఆయన ఆజ్ఞలను పాటిస్తే అప్పుడు మనదనుకునే భూమి పండుతుంది, వర్షం వర్షిస్తుంది.

**✶ప్రజలందరు నిన్ను స్తుతించు దురు గాక అప్పుడు భూమి దాని ఫలములిచ్చును.**

పై వాక్యము దేవుడు ఎంతో బాధతో వ్రాయించిన వాక్యముగా మనకు కనబడు తుంది. ఎందుకంటే ఏ తండ్రైనా కొడుకు చేయి దాటిపోతుంటే తప్పనిసరిగా ఎంతో బాధతో "నువ్వు ముందు నా మాట విను-అప్పుడు నీకు అన్నం పెడతాను" అని కోపంతో అంటారు. మరి దేవుడు కూడా విసిగిపోయి తన ప్రవక్త నోట నుండి పలికిన మాట ఇది.

ప్రజలు స్తుతిస్తేనే భూమి పండుతుందని దేవుడు చెప్తున్నారు. దీనికి కారణం మనం దేవుని స్తుతించకపోవుటయే! దేవునికి ఒక గంట ఇస్తే మిగిలిన '23' గంటలు మన అవసరాలకే వాడుతున్నాం. దేవునికి ఒక గంట ప్రత్యేకంగా కేటాయించమని దేవుడు ఎక్కడా చెప్పలేదు. దివారాత్రులు ధ్యానించమన్నారు. ఆలోచించండి! ఆచరించండి! పత్రిక కొరకు ప్రార్థించండి.

- వై.యల్.రవిరాజు

## పాఠకుల ఆలోచనలలో.... క్రైస్తవనాడు, చదువుటకుగల కారణాలలో కొన్ని...

ప్రభువైన యేసుక్రీస్తును అత్యద్భుతంగా, ఆశ్చర్యకరరీతిలో రకరకాల పేర్లతో వర్ణించుట. ముందుగా ఆయనకిచ్చి ప్రతిఫలం పొందగలవాడెవడని వ్రాయబడిన లేఖనాన్ని నెరవేర్చుటకు ఇష్టపడి మొదటిపేజీలో యేసుక్రీస్తుని వర్ణించుట 'క్రైస్తవనాడు' ప్రత్యేకత.

సమకాలీన రాజకీయ వార్తలు, సమీక్షలు వీలును బట్టి ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తూ ఎన్నదగిన ఎడిటోరియల్ 3వ పేజీలో...

దేవుని జ్ఞానం అనంతమైనదని మానవవిజ్ఞానం అందులో కొంతమాత్రమేనని శాస్త్రవేత్తల పరిశోధనలను సమకాలీన పరిస్థితులతో సరిపోల్చుతున్న వైనం మనకును, విద్యార్థులైన మన పిల్లలకోసం... అద్భుతంగా అనిపించునట్లు సాగుతున్న వివరణలు... 3వ పేజీలో....

సంచలనాత్మక రచనలు, మీటింగుల వివరాలు, టి.వి. కార్యక్రమాలు

"చాకిరేవు" బూజుపట్టిన సిద్ధాంతాలకు చెల్లుచీటి, వాక్య ప్రకారం సరిచేస్తూ వివరించుట, సరిచేయుటే చాకిరేవు - 5వ పేజీలో...

తెలుసుకుందాం! క్రైస్తవ పత్రికలలో కానరాని నూతన ఆలోచనే తెలుసుకుందాం! అనేక విజ్ఞాన, చరిత్ర, అంతరిక్ష సంబంధ విషయాలను టూకీగా మనకోసం... విద్యార్థులైన పిల్లలకోసం జనరల్ నాలెడ్జ్‌కి, కాంపిటీషన్ పరీక్షలకు ఉపయోగకరంగా ఉండునట్లు తెలియజేస్తున్నదే. "తెలుసుకుందాం"!

బైబిలుకు సంబంధించిన కథా కథనాలు, వివరణా పూర్వక వ్యాసాలు

"మినిస్ట్రీలు" చేయవలసిందేమిటి? చేస్తున్నదేమిటి? సంచలనాత్మకంగా వివరించబడుచు సరియైన విధంగా సేవజరగాలని, ప్రభువుకు మహిమగా మినిస్ట్రీలుండాలని సాగే వివరణే మినిస్ట్రీలు. నిస్సంకోచంగా తప్పులను ఖండిస్తూ బైబిలు ప్రామాణికంగా వ్రాయబడుచున్న కథనాలు అపూర్వం, అనితరసాధ్యం అనిపించినట్లు.... మనకోసం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసం

సువార్త సభలు, మందిర ప్రతిష్టతలు, సేవకుల సేవా జీవితాలు క్రైస్తవులు ఆధ్యాత్మికంగా బలపడుటకొరకు... వీలును బట్టి ప్రచురించుట.

### మామాట

క్రైస్తవలోకంలో ఇంతవరకూ ఇటువంటి పత్రిక రాలేదని అనిపించుకొనే విధంగా మొదటనుండి చివరి పేజీవరకు ఉన్న రచనలు మీకును ఆమోదయోగ్యంగా అనిపిస్తే వెంటనే చందాదారులై ప్రోత్సహించి, ప్రభువును బలీయంగా ప్రకటించు పత్రిక క్రైస్తవనాడు అని చెప్తూ మీ స్నేహితులను, బంధువులను కూడా క్రైస్తవనాడు పాఠకులుగా చేర్చాలనే మా ఆకాంక్షను తీరుస్తారు కదూ...

మనకున్న అనేక పత్రికలలో క్రైస్తవనాడు ప్రత్యేకమైనదని మీరు చదువుట మొదలుపెట్టగానే తెలిసిపోతుందని మా ప్రగాఢ విశ్వాసం! మా కొరకు ప్రార్థించండి.

# మార్కెటింగ్ సపోర్ట్

**(MARKETING SUPPORT)**

**రచయితలకు, కవులకు, ప్రచురణకర్తలకు (పబ్లిషర్స్)**

**సి.డిలు, డి.వి.డిలు, క్యాసెట్లు, ప్రొడక్ట్స్...**

**మొదలగునవి తయారీదారులకు సదవకాశం**

పుస్తకములు, సిడిలు, డివిడిలు,( క్రిస్టియన్/ జనరల్) రాష్ట్ర వ్యాపితముగా, దేశ వ్యాపితముగా (తెలుగు, హిందీ, ఇంగ్లీషు... మొదలగు అన్ని భాషలలో డిస్ట్రిబ్యూషన్, మార్కెటింగ్, ప్రింటింగ్ మరియు ఇతర అంశములలో సహకారము (SUPPORT) కావలసిన వారు వెంటనే సంప్రదించండి.

**ఫోన్ : 9397802505, 9396862506**

**మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి**

*మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.*

**ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588**


# మనలో మాట !

**- సైమన్ డేనీ**

(గత సంచిక తరువాయి...)

మనం కూడా ఒకేసారి పదముగ్గుర్ని కాకపోయినా ప్రతీ తొమ్మిది నెలలకు ఒకసారి (?) ఒకర్ని కనేస్తూవుంటాము. ఎవరైనా ఏమైనా అంటే బైబిల్ వాక్యాలు వల్లె వేస్తుంటాము. దేవుని కుమారుడైన ఆదాము ముందుగా ఇద్దర్ని కన్నాడు. ఒకడు మరొకణ్ణి చంపి నరహంతకుడయ్యాడు. ఆదాము 810 సంవత్సరలు వచ్చేవరకు బ్రతుకుతూ డజన్ల కొద్దీ పిల్లల్ని కన్నాడు. వాళ్లందరూ ఎందుకు పనికివచ్చారు? ఎవరి దారిన వాళ్లు పిల్లల్ని కంటూనేవున్నారు (భూమిని నింపమన్నాడు కదా దేవుడు) ఆదాము అయితే కనీసం 30 మంది కొడుకుల్ని, 30 మంది కుమార్తెల్ని కన్నాడు (కానీ కనీసం 300+300 మందిని కనివుంటాడని లెక్క చరిత్రలో ఉంది) ఆ తరువాత అబ్రహాము, ఇస్సాకు, యాకోబు, దావీదు, సొలోమోను మొదలగువారు ఎంతమందిని కన్నారు? ఏమైపోయారు?

ఈనాటి క్రైస్తవ విశ్వాసులు ఎంత మందిని కంటున్నారు? వాళ్లు ఏమై పోతున్నారు? ఏమవుతున్నారు? నా చిన్నప్పుడు - పనికిమాలిన వాళ్లని తిట్టే తిట్టు ఒకటి గుర్తొస్తుంది. "వాడి తలమీద 100 రూపాయలు పెట్టి, 50 రూపాయలకు అమ్ముదామన్నా ఎవడూ కొనడు" అనేవారు. చాలా విచారకరం, సిగ్గుకరం, అవమానకరం.

మనకు సేవచేయడం కోసం సృష్టిని సృష్టించాడు. అంటే సృష్టి కంటే మనం విలువైనవారం. సృష్టి మీద మనం అధికారులం. వాటిని తినడానికి, అనుభవించడానికి దేవుడు మనకిచ్చాడు. మనం సృష్టికి కిరీటం, దేవుని రూపం మనది. సృష్టిలో వున్న ఏ జంతువు కంటే, పశువు కంటే, పక్షుల కంటే మనం తెలివి, జ్ఞానం వున్నవారం అన్నమాట! అయితే మనం కోతికి పుట్టినవాళ్లలా, ఒక చోట ఉండలేక, కొమ్మల మీద నుండి దుముకుతూ, గంతులు వేస్తూ, కోతికంటే, ఎద్దుకంటే, గాడిద కంటే, చీమలకంటే, పంది, కుక్క, నక్క మొదలగు ప్రాణుల కంటే అజ్ఞానంగా జీవిస్తున్నాము. అందుకే దేవుడు మనల్ని జంతువులతో పోల్చడమే కాదు మనకంటే అవే మంచివన్నాడు.

నీవూ, నీవు కన్న బిడ్డల్ని ఎవరితో పోల్చుకుంటున్నావు? వారి వలన నీకు గానీ, నీ కుటుంబానికి గానీ, నీ సంఘానికి గానీ, బయట సమాజానికి గానీ దమ్మిడీ లాభం వుందా? ఉంటేనే నీ జీవితం ఉన్నతంగా గుర్తించబడుతుంది. లేదా దేవుడు కూడా మిమ్మల్ని క్షమించడు. "సోమరియైన చెడ్డదాసుడా..." అని అంతటితో ఊరుకోకుండా "పనికిమాలిన ఆ దాసుని వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి, అక్కడ ఏడ్పును, పండ్లు కొరుకుటయు ఉండును" అంటున్నాడు. మనిషన్నవాడు, మరి ముఖ్యంగా ప్రభువును నమ్మిన ప్రతీ స్త్రీ, పురుషుడు, యవ్వనులు "యజమానుడు వాడుకొనుటకు అర్హమై, దేవునికి ఉపయోగపడునట్లు, లేదా ఒనేసిము అనే వాడు నిష్ప్రయోజకుడిగా వుండి, ఆ తరువాత ఇద్దరు గొప్ప దేవుని సేవకులకు (ఫిలేమోను, పౌలు) ప్రయోజనకరమైన వాడు అయినట్లు మనం అవ్వాలి. ఇది 2000 సంవత్సరాల క్రితం జరిగింది. మనకెందుకనుకుంటున్నారా? నేటిదినాలలో కూడా ఎందరో పూర్తిగా దేవునికి, దేవుని సేవకులకు, దేవుని బిడ్డలకు సహాయపడటం మొదలుపెట్టిన తరువాత, పైనున్న దేవుని కృపను పొంది, "నన్ను ఘనపరచువారిని నేను ఘనపరచుదును" అని యెహోవా సెలవిచ్చిన మాటప్రకారం ఇప్పుడు ఘనమైన జీవితం జీవిస్తున్నారు.

ప్రియమైన తండ్రీ, తల్లీ, కుమారుడా, కుమారీ, నీ జీవితంలో నీవెక్కడున్నావు? నీ పరిస్థితి ఏమిటి? నీమీద ఆశలు పెట్టుకున్న వారిలో మొదటివాడు దేవుడే! ఆయనకు ఉపయోగపడే పాత్రగా నిన్ను చేసుకున్నాడు. కానీ నీవు ఆయనకు ఉపయోగపడు తున్నావా? ఆయన పాత్రవైన నీవు దేవునికి వాడబడుతున్నావు? ఆయన కోసం, ఆయన బిడ్డల కోసం నీవు ఎంతగా వాడబడుతున్నావో నీవు అంతగా నింపబడతావు! నీవు దేవుని హృదయాన్ని ఆయన బిడ్డల హృదయాలను నింపుతు ఉంటే, నీ స్వంత జీవితంలో వున్న ఆ ఖాళీలు నింపబడుతూ ఉంటాయి. నీవు ఎంతకాలం అయితే నీ సొంత జ్ఞానంతో ప్రాకులాడుతూ ఉంటావో అంతకాలం ప్రశస్తమైన, దేవుడిచ్చిన నీ జీవితకాలాన్ని వృథా చేస్తున్నవన్నమాట!

నీవనుకున్నది జరగాలంటే దేవుడు అనుకున్నది ముందుగా నీవు చేయాలి. సామెతలు 3:5,6,7 మొదటి భాగం చదువు. దేవుని దగ్గర నీవు గుర్తింపు పొందితే, ప్రపంచం అంతా నీదే!


**మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి**

**మీ సంఘం/సంస్థ కోసం 'క్రైస్తవనాడు'లో పేజీ, అరపేజీ, పావుపేజీ ప్రకటనల కాంట్రాక్టు కొరకు సంప్రదించండి. కాంట్రాక్టు ఆరు నెలలు/ ఆ పైబడినదై ఉండాలి.**

సంప్రదించండి! బలపరచండి!!

ఆసక్తిగల వారు 'క్రైస్తవనాడు'లో ఒక పేజీకి సరిపోయే ప్రకటనలు తీసుకువచ్చి తగిన ఆదాయం పొందండి.

**శుభాకాంక్షలు:**

పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగరోజులు, శుభవార్తలు మొదలగునవి కేవలం రూ.600లకే మీ క్రైస్తవనాడులో ప్రకటించండి! ఆరు నెలల పాటు పత్రిక ఉచితం. ప్రకటించుకునే అవకాశం మూడుసార్లు (పై వాటిలో ఏవైనా సరే)

**క్లుప్త ప్రకటనలు:**

పోస్టుకార్డు మీద ఒకవైపు రాసి పంపించే ఏ ప్రకటనైనా క్రైస్తవనాడులో రూ.300లకే ప్రచురిస్తాం.

**ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588**


## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు

మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు

తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు

మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు

తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు

మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు

తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు

తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'

ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు



- ఎడిటర్

## అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం... 4

# సంఘాలలో...కూటములలో... కాపరుల విశ్వాసుల బాధ్యత

**✶ విందురని నేనెవరితో మాట్లాడెదను? ఎవరికి సాక్ష్యమిచ్చెను? వారు వినుటకు తమ మనస్సు సిద్ధపరచుకొనరు గనుక వినలేకపోయిరి. ఇదిగో వారు యెహోవా వాక్యమందు సంతోషము లేనివారై దాని తృణీకరింతురు.**

సంఘాలలో ఎవరికిష్టం వచ్చినట్లు వారు పద్ధతులను ప్రవేశపెట్టే పరిస్థితి పోవాలి. లేఖనాలను ఎరుగుటకును, ఆచరించుటకును ఇష్టపడుమనస్సు రావాలి.

అలా ఉన్నప్పుడే సంఘాలు వర్థిల్లి క్రీస్తు మహిమను కనబరుస్తాయనుటలో మనకెటువంటి సందేహం అక్కరలేదు. అప్పుడే విశ్వాసులు అనుకోని పరిస్థితుల లో వేరొక సంఘానికి వెళ్ళినా సంతోషంగా దేవునియందు ఆనందిస్తారని సుళువుగా చెప్పవచ్చు. ఇవన్నీ సాధ్యమై సంఘ సంఘానికి అడ్డంకిగా ఉన్న పద్ధతులు పోయి కలుస్తాయనుట అసాధ్యమేమీ కాదు. మనలో దేవుని యెదుట తగ్గింపు ధోరణి

## బేతని సంఘం

ఉంటే సుసాధ్యమే. మనందరం క్రీస్తుకు మహిమ తెచ్చుటకు ఏకమనస్కులమైతే. సాధ్యంకానిదేముంటుంది. మన ఐక్యతే దేవుడు కోరేది. కాపరులు లేఖనాల్లో గల క్రీస్తును విశ్వాసులకు కనబర్చాలి. సిద్ధాంతాలు పరలోకానికి మనల్ని చేర్చవు. ఏ ఒక్కరి పద్ధతి బైబిలుకు అనుకూలంగా కనబడుట లేదని పండితుల అభిప్రాయం.

ఎందుకనగా సంఘకాపరి దేవుడు మాట్లాడాడని, దర్శనమిచ్చాడని తన బ్రతుకు తెరువుకు ఒక కథ అల్లుతాడని అది అనేక సార్లు విన్న విశ్వాసులు తరువాత కాలంలో ఏ పని దొరక్క కాపరి అవతారమెత్తి అదే కథని రిపీట్ చేస్తారని, ఇటువంటివే సంఘం

## కర్మేలు సంఘం

ముక్కలై అనేక గొడవలకు దారితీయుటకు కారణమని విజ్ఞులు చెప్తుంటారు. కాపరులైనా, విశ్వాసులైనా బాగుగా చదివే పిల్లల్ని లోకస్థులు చెప్పుకొనే పెద్ద చదువులు చదివించుటకు ఎగబ్రాకుతారు. దాన్ని తప్పు పట్టుటలేదు. కాని చదువు అబ్బని పిల్లల్ని తెలివిగా దేవుని సేవకునిగా అవతారమెత్తిస్తారు. ఇది నూటికి నూరుపాళ్ళు దేవుని చులకనగా భావించడమే. పేరుకి వీళ్ళకి బైబిలు ట్రైనింగు, అదీ కూడా వేరే పేరెన్నికగన్న సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించుటకే బోధకత్వం ఒక ఉద్యోగమై బ్రతుకు తెరువైనదనుట బాధాకరం. బ్రతుకుటకు బైబిలు కారాదని అనేకులను క్రీస్తులో

## బేతేలు సంఘం

బ్రతికించుటకు బైబిలని గుర్తెరగాలి. ఉద్యోగాలకై బైబిలు ట్రైనింగు చేయువారెలా అనేకులను క్రీస్తులోకి నడిపిస్తారు? నడిపించుట బహుకష్టతరం. సువార్త వెనుకబడిపోతుందనుటకు కారణం.. బైబిల్లోనున్న దేవుని మనస్సు అర్థం చేసుకొనుటలో గల పొరపాటేనని విజ్ఞులు చెప్తుంటారు. సంఘం బలపడాలంటే కాపరి స్థిరుడై ఉండాలి. సంఘస్థులను ఆధ్యాత్మికంగా, బలపర్చాలి.

విశ్వాసులు ఆర్థికంగానూ ఎదుగుటకు తగు సహాయ మందిస్తూ, సలహాలిస్తూ నడిపించాలి. విశ్వాసులు కాపరి మాటను గౌరవించాలి. తగువిధంగా తమ జీవితాలను

## యెరూషలేముసంఘం

మలచుకొంటూ సంఘాభివృద్ధిలో పాలు పంచుకోవాలి. అలాలేని, చెయ్యని ఏ సంఘము క్రీస్తుకు మహిమను ఆపాదించలేదు. క్రీస్తుకు ఏ విధంగాను మాదిరి చూపదు. అటువంటి సంఘాలున్ననూ లేనట్లే సుమా! తమ బ్రతుకుకాలంలో మన ప్రభువైన యేసుక్రీస్తును లోకానికి బలంగా ప్రకటించని ఏ సంఘమైనా వర్థిల్లదని తెలుసుకోవాలని భయభక్తులు "దేవుని యందు" గల క్రైస్తవ విశ్వాసుల అభిప్రాయం. మనందరకును తండ్రియైన దేవుడు ఒక్కరే! కుమారుడైన యేసుక్రీస్తు ఒక్కరే. బైబిలు ఒక్కటే... మన సంఘాలలో భోదంతయూ ఒక్కటేనా? ఆలోచించండి.

# తెలుసుకుందాం!

- ❖ 1977లో ఉప్పెన వల్ల సుమారు 10వేల మంది ప్రజలు మరణించిన ప్రాంతం దివిసీమ కృష్ణాజిల్లాలో ఉంది.
- ❖ సింహం సగటు ఆయుర్ధాయం 40 సంవత్సరాలు.
- ❖ భూకంపాలను సంబంధించిన శాస్త్రం "సెస్మాలజీ".
- ❖ సుమారు 25,000 సంవత్సరాలకు ముందుండిన కాలాన్ని "పాత రాతియుగం" అని పిలుస్తారు.
- ❖ కత్తిపట్టుకొనువారందరూ కత్తిచేతనే నశింతురు అని యేసుక్రీస్తు చెప్పారు.
- ❖ ఒక గొప్ప ఆదర్శం కోసం పోరాడుతూ ప్రాణాన్ని త్యాగం చేసేవారు ఎప్పటికీ అపజయం పొందరు. -లార్డ్‌బైరన్.
- ❖ రంప తిరుగుబాటు అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో (1922-24) జరిగింది.
- ❖ రంప తిరుగుబాటు అణచివేతకు ప్రత్యేకంగా వచ్చిన కమిషనర్ "రూథర్‌ఫర్డ్".
- ❖ మదనపల్లిలో జాతీయ కళాశాలను "అనిబిసెంట్" (1961లో) స్థాపించారు.
- ❖ వందేమాతరం ఉద్యమ సందర్భంగా ఆంధ్రాలో పర్యటించిన జాతీయనాయకుడు "బిపిన్ చంద్రపాల్".
- ❖ హృదయంలో మాలిన్యం వున్న మనిషి ఆరోగ్య వంతుడుగా వుండలేడు -నెహ్రూ
- ❖ ఒకడు నిన్నొకమారు మోసగిస్తే అది అతని తప్పు, రెండుసార్లు మోసగిస్తే అది నీ తప్పు-రుమేనియా సామెత.
- ❖ గొప్ప పనులు పట్టుదల వల్ల పూర్తి అవుతాయి కాని, బలం వల్ల కాదు. -శ్యామ్యూల్ జాన్సన్.
- ❖ మనం చేస్తున్న పనిలో కాదు- మనం ఆలోచిస్తున్న దానిలో, మనం అర్థం చేసుకున్న దానిలో మన హుందాతనం వుంటుంది. -జార్జి శాంతాయన.
- ❖ తనకు తాను గురువు అయిన వ్యక్తి జగద్గురువు అవుతాడు- జిడ్డు కృష్ణమూర్తి.
- ❖ మరణానంతరం కూడా నువ్వు గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయలేదా వ్రాయదగిన పనులు చెయ్యి -ఫ్రాంక్లిన్.
- ❖ గతంతో సంబంధాన్ని తెంచివేసే భవిష్యత్తు నాకు అవసరంలేదు- జార్జ్ఇలియట్
- ❖ క్రమశిక్షణని మనంతట మనం నేర్చుకుంటే మంచిది. లేకుంటే ప్రపంచమే మనకు నేర్పి తీరుతుంది -విలియం ఫెదర్.
- ❖ ప్రేమించడం, ద్వేషించడం మన చేతులలో లేదు. అది మనలోని ఇచ్ఛ, విధి అధీనంలో ఉంటుంది-మార్లో.
- ❖ 'స్కౌట్' ఉద్యమాన్ని ప్రారంభించింది 'బొడెన్‌పావెల్'
- ❖ రెడ్‌క్రాస్ సంస్థను హెన్రీడ్యునాంట్ ప్రారంభించారు.
- ❖ ఇంటెలిజెంట్ పరీక్షలను కనుగొన్నది 'బినె'
- ❖ బ్యాక్టీరియాను కనుగొన్నది లీవెన్‌హాక్
- ❖ గ్రాఫాలజీ అంటే చేతివ్రాతను అధ్యయనం చేసే విద్య
- ❖ ప్రపంచంలో అతిపెద్ద ఎడారి 'సహారా'
- ❖ హిమాలయాల్లోనున్న మానససరోవరం ప్రాంతంలో బ్రహ్మపుత్ర, కరాళగంగ, సెట్లైజ్,సింధు నదులు పుట్టాయి.

సేకరణ:- **వై.ఎల్.రవిరాజు**, గ్రేటర్‌విశాఖ

**గమనిక**

**✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.**

**మీ... మా... క్రైస్తవనాడు చందాదారులై సువార్తకు సహకరించండి ఆధ్యాత్మిక మేలు పొందండి**

*కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.*

*సెల్ : 98491 34647*

# తిరుగుట - బ్రతుకుట

- మాదం భాస్కర్, కడప

మరణము నొందువాడు మరణ ము నొందుటను బట్టి నేను సంతోషించువాడను కాను. కావున మీరు మనస్సు త్రిప్పు కొనుటె అప్పుడు మీరు బ్రతుకు దురు. యెహేజేలు 18:32.

లోకములోనున్న మనుషులం దరు దేవుడు తెలియ జేస్తున్న ఈ మాటలు తప్పకుండా వినవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే దేవుడు ఎంతో శ్రేష్ఠకరమైన మాటలు మానవాళికి అందించినప్పటికే మన పూర్వీ కులు సహితం ఆయన మాట లను ఖాతరు చేయలేదు. అందుకే జెకర్యా 1:4లో "మీ దుర్మార్గతను, మీ దుష్క్రియలను మాని తిరుగులేని వారికి ప్రకటించినను వారు వినకపోయిరి అని అంటు న్నాడు.

**ఆయనవైపు తిరుగమని ఎందు కు దేవుడంటున్నాడు?**

ఆనాటి పూర్వీకుల నుండి ఈనాటి మన వరకు ఎందరో ప్రజలు దుర్మార్గతలోను, దుష్క్రి యలలోను సాగిపోవుచున్నారు. ఎన్నో రకముల దుర్మార్గత మనుషుల్లో గూడు కట్టుకొని మనుషులను ఏలుబడి చేస్తుంది. దుర్మార్గత దుష్క్రియల ఫలితమే పాపము. దేవుని మాట వినకపోవటమే పాపము. విశ్వాస మూలము కానిదేదో అది పాపము. అయితే ఆ పాపము వలన వచ్చు జీతము మరణము. ఈ మరణము రెండు రకములు (1) భౌతిక మరణము (2) ఆత్మీయ మరణము (లేక) రెండవ మరణము. ఈ మరణం పొందుట ప్రేమగల దేవునికి ఇష్టం లేదు. ఒక వ్యక్తి భౌతికంగా మరణించినా ఫర్వాలేదుగాని తాను ఆత్మీయంగా మరణించకూడదు అన్నదే పరిశుద్ధ గ్రంథములోని దైవిక సారాంశము. ఇక్కడ ఒక సత్యాన్ని గ్రహించడం ఎంతైనా అవసరం. రెండు సార్లు మరణించేవారున్నారు. ఒకేసారి మరణించేవారున్నారు.

"రెండుసార్లు జన్మించిన వారికి ఒకే మరణం ఉంటుంది. ఒకసారి జన్మించిన వారికి రెండు మరణాలుంటాయి".

ఈ వాస్తవం తెలుసుకొనుటకు యోహాను 3:3-6 మరియు ప్రకటన 20:12-15వ. ధ్యానిస్తే స్పష్టమవుతుంది. కాబట్టి ఇట్టి భయంకరమైన అగ్నిగుండములో నుండి లేక ఈ రెండవ మరణము నుండి విడిపించబడాలనే దేవుడు కోరుచున్నాడు. తన ఉద్దేశ్యాన్ని పై ప్రారంభ వచనంలో స్పష్టముగా తెలియజేయుచున్నాడు. తనవైపు తిరుగమంటున్నాడు.

**దేవునివైపు ఎలా తిరగాలి?**

మీ హృదయములను చింపుకొని ఆయన తట్టు తిరుగుడి. యోవేలు 2:13. మనుషులకు హృదయం ప్రధానమైనది. ఆ హృదయం నిండినదాన్ని బట్టి నోరు మాటలాడును అని దేవుడు తెలియజేస్తున్నాడు. హృదయంలో తలంచిన లేక నిశ్చయించిన దాన్ని బట్టి మనిషి పాపము చేస్తున్నాడు. అందుకే యిర్మీయాభక్తుడు హృదయం అన్నింటికంటే మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధి కలది అంటున్నాడు 17:9 కాబట్టి దీన్ని చింపుకోవాలి. పశ్చాత్తాపముతో మన హృదయములను చింపుకొని ఆయన తట్టు తిరుగమని యోవేలు చెప్పుచేన్నాడు. దేవుడు మొట్ట మొదట మానవుని అడిగే కోరిక కూడా ఇదే. "నా కుమారుడా నీ హృదయం నాకిమ్ము" ఎంత దూరదృష్టితో దేవుడు మనలను, మన హృదయాన్ని అడుగుచున్నాడో చూడండి. మనుషులు తాము చేసిన పాపమును బట్టి పశ్చాత్తాపం కలిగినప్పుడే తమ హృదయాన్ని దేవుని ఎదుట చింపుకోగలుగుతారు. పరిష్కారము పొందుకోగలుగుతారు.

ఒక వాహనం మనం గమనించి ధ్యానిద్దాం. ఒక మంచి అందమైన వాహనం మనకుంది. అది అన్నివిధాల బాగనే ఉంది. అనేకులను ఆకర్షిస్తుంది.అయితేదాన్ని ఇంజన్ సరిగాలేదు. మెకినిక్ పరీక్షించి చూస్తే అదెంతో చెడిపోయి ఉంది అని అన్నాడనుకోండి. మరి దీనికి విలువ ఉంటుందా? దీన్ని కలిగిన మనకు విలువ ఉంటుందా?

ఉండదనే మన మందరం ఏకీభవించక తప్పదు. అలాగే ఒక మెకానిక్‌లాగ దేవుడు. మనుషుల హృదయమనే ఇంజన్‌ను చూస్తున్నపుడు అది ఘోరమైన వ్యాధి కలదిగా చెడిపోయివుంది. ఈ చెడిపోయిన హృదయంగా మనుషుల హృదయాలుండాలంటే వాటిని బాగుచేయగల ఒకే ఒక్క మంచి మెకానిక్, ఈ ప్రపంచములో ఒకే ఒక "ఎక్స్‌పర్ట్" యేసుక్రీస్తు ప్రభువే. ఆయన యొద్దకు, ఆయనవైపు తిరిగి పశ్చాత్తాపంతో ఆయన చేతికి మన హృదయం అందివ్వాలి.

"ప్రభువా నేను పాపిని, పాపపు హృదయం కలిగినాను. దయతో నన్ను క్షమించు ఈ నా హృదయం తీసుకో నూతనంగా మార్చు" అని ప్రార్థించవలెను..

**(ఇంకావుంది)**

**క్రైస్తవనాడు ప్రథమ వార్షిక ప్రత్యేక సంచిక రాబోతుంది... ప్రార్థించండి!**

మీమీ సంఘాలలో కార్యక్రమాలు తెలియపరచండి. అత్యద్భుత రీతిలో అనేక లేఖన మర్మాలను వివరించుటకు అధిక ప్రాధాన్యతనిస్తున్నాం. మీ...మీ.. వ్యక్తిగత, సంఘపరంగా వివరాలను పంపి ప్రచురించుకోవాలని ఆశిస్తున్నాం. ప్రతి రెండు పేజీలలో ఒక పేజీనందు బైబిలుకు సంబంధించిన ఆశ్చర్యకర వివరణ ఉంటుంది. ఈ ప్రత్యేక సంచిక భద్రంగా దాచుకునే మీ ఆధ్యాత్మిక లైబ్రరీలో ప్రత్యేక స్థానం పొందుతుందని మేము నమ్ముతున్నాం. అందుకు తగ్గ కృషి చేస్తున్నాం. మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడును ఉంటాయని ఆశిస్తున్నాము. పత్రిక మల్టీకలర్‌లో తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం... ప్రకటనలిచ్చి సహకరిస్తారు కదూ...

సంప్రదించండి :
**9849134647, 9393121588, 9866113513**

**అగాపే**

**క్రైస్తవ వివాహవేదిక**



రక్షణ, మారుమనస్సు పొందిన క్రైస్తవ విశ్వాసుల కొరకు స్థాపించబడిన క్రైస్తవ ఆధ్యాత్మిక వివాహవేదిక

సంప్రదించండి : పాస్టర్ వేల్పుల సత్యనారాయణ,
ఎస్‌ఎఫ్‌ఎ-223, ఆటోనగర్,
విశాఖపట్నం-12, బిహెచ్‌పివి పోస్ట్, ఫోన్ : 9948810378

**KSM**

**MARRIAGE BUREAU**





**TRAVELS**
(Abroad Services)



**గల్ఫ్‌లో... ఉద్యోగావకాశాలు**

D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S.,
Visakhapatnam, A.P. **Phone : 0891 - 2520714, Cell :98850 73965**

**వరుడు కావలెను**

వధువు - **తమిళ్ క్రిస్టియన్** చదువు - **ఇంటర్**
వయస్సు - **28** సం॥లు ఎత్తు - **5** అడుగులు
**క్రైస్తవ విశ్వాసి కావలెను**
**వివరములకు : ఫోన్ : 2781179**

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్ట్రీలు

ధారావాహికం-9

- ఎడిటర్

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

విశ్వవ్యాప్తంగా అనేకులను తనకు సాక్షులుగా ఉన్నత స్థితిలో నుంచిన

విశాఖలో ఉన్న


# సెయింట్ ఆంథోనీ

ఉన్నత పాఠశాల

క్రీ॥శ॥1970-85లలో ప్రధానోపాధ్యాయులు మరియు కరస్పాండెంట్‌గానున్న

## ఫాదర్ జోజిబాబు సేవలు ఎంతో శ్లాఘనీయం!!

### మరచిపోలేని పూర్వ విద్యార్థులు-మరువరాని ఆ దినాలు




రోమన్‌శైలిలో కట్టబడిన చర్చి

(గత సంచిక తరువాయి...)

చుట్టూ ప్రహారి మధ్యలో ప్రశాంతతో కూడిన విద్యావిధానం వారికే సొంతమా అనిపించక మానదు. క్రమశిక్షణలో కూడా ప్రేమ కనబడుతుంది. విద్యార్థి ఉజ్వల భవిష్యత్తు మాత్రమే ఆ పాదరీలకు కనబడుతుందని ఎందరో పెద్దలు ఇప్పటికీని సాక్ష్యమిస్తుంటారు. మత ప్రచారం అను మాటే విన బడని స్కూలే సెయింట్ ఆంథోని అని విశాఖలోగల అన్ని మతాల వారును చెబుతుంటారు. ఎందుకనగా అన్ని మతస్థుల పిల్లలు కలగలసి అన్యోన్యంగా చదువుకునే ఏర్పాట్ల యందు స్కూలు యాజమాన్యం ఎక్కువ శ్రద్ధ కనబరుస్తుం దని చెపుతుం టారు. క్రైస్తవ మిష నరీల స్కూలయి నను అందరిని సమదృష్టితో చూసే విధంగానే ఉపాధ్యాయులుంటారని విద్యార్థుల తల్లిదండ్రులే సాక్ష్యమిస్తుంటారు. స్కూలు జరుగునంతసేపు క్రైస్తవ స్కూలు అను తలంపే మకెవ్వరికి రాదని అక్కడి విద్యార్థులే చెబుతుంటారు. అదే సెయింట్ఆంథోని ప్రత్యేకత గా భావించవచ్చు. ఈ విషయమై పూర్వ విద్యార్థులైన క్రైస్తవేతరులను ప్రశ్నిస్తే వారు మేము సెయింట్ ఆంథోని స్కూల్లో ఒకప్పుడు చదువుకున్నామని గర్వంగా చెప్పు కుంటుంటామన్నారు. అప్ప టి సహ విద్యార్థులు ఇప్పటి దినాలలో అనుకోని విధంగా ఎదురయితే మాలో ఎంతో చెప్పలేని ఆప్యాయత కలుగు తుందని చెపుతారు.

మేమలా ఆలోచించుటకు మాకు స్కూలు యాజమాన్యం నేర్పిన భయ భక్తులతో కూడిన విద్యావిధానవేం కారణమని గర్వంగా చెప్పుకొనుటకు సందేహించమని పూర్వ విద్యార్థులు ఎందరో సాక్ష్యమిస్తుంటారు. ఉన్నత స్థానంలో విలసిల్లిన సెయింట్ ఆంథోని ప్రధానోపాధ్యాయుడిగా 70,80 దశకాల్లో ఉన్న ఫాదర్ జోజిబాబు అప్పటి విద్యార్థులకు మరపురాని మాణిక్యమే. ఆయనను నేటికిని వారు అత్యున్నతంగానే గౌరవిస్తుంటారు.



ఫాదర్ జోజిబాబు
మాజీ కరస్పాండెంట్ & ప్రధానోపాధ్యాయులు



బిషప్ నివాసమందిరం

(వచ్చే సంచికలో..)

✶ తమ ఆస్తియే ప్రాపకమని తమ ధన విస్తారతను బట్టి పొగడు కొనువారికి నేనేల భయపడవలెను

## విదేశీయులు బోధకులుగా వచ్చు...

# క్రైస్తవ మహాసభలకు ఆటంకమా!

### విదేశీబోధకులను నిరోధించుటెంతవరకు న్యాయం... ఒక సమీక్ష

ఆ విధంగా క్రీస్తు సువార్తను అనేకులకు ప్రకటించుటే అందరకును ఆశీర్వాద కారణమవుతుందని మనమెరుగని వారమా! కాబట్టి ఇకపైనైనా విదేశీ బోధకులు మీటింగులలో ప్రసంగించుటకు ప్రభుత్వపరంగా పర్మిషన్లు తీసుకొనుటకు తగు సమయం కేటాయించాలని అనేకుల అభిప్రాయం. అప్పటికప్పుడు వారిని తీసుకొచ్చి వారిచే మనకు బోధించి మనకు నేర్పించాల్సింది ఏమీ ఉండదని కొందరి అభిప్రాయం. అంతరాయాలు జరుగుచున్నాయని తెలిసినను కొందరు స్వార్థంతో ఇవేమీ తెలియని విదేశీయులను తీసుకొచ్చి పబ్బం గడుపుకుంటున్నారని బలంగా వినబడుతుంది. వారిని తీసుకొచ్చి సభలకు ఆటంకమేర్పడగానే వారిని ప్రక్కన పెట్టి, బొమ్మల్లా వాడుకుంటూ తమ తమ ఆధిక్యతలు వారి సహకారంతో నిర్వాహకులు కనబరుచుకుంటున్నారని విశ్వాసుల్లో అధికశాతం బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. సభలు జరగకుండా అడ్డుకుంటున్నారని తెలిసినా నిర్వాహకులు విదేశీయులను తీసుకొచ్చి సభలు జరుపునట్లు ప్రచారాలు చేస్తున్నారంటే అది కేవలం సమాజంలో పరపతి పెంచుకొనుటకేననే విషయం స్పష్టంగా తెలిసిపోతుందని రాజ్యాంగాన్ని గౌరవించు వారనేకులు తమ వాదనను వినిపిస్తున్నారు. ఇంతకూ ఈ విషయంలో అమాయకులెవ్వరా అంటే బోధించుటకు వచ్చి బోధించకుండా ప్రక్కన బొమ్మల్లా కూర్చొను విదేశీయులు వారి బోధనలు విందామని వచ్చు ఇవేమీ తెలియని అమాయక విశ్వాసులేనని క్రైస్తవ పండితులెందరో అభిప్రాయ పడుచున్నారు. ఎందుకంటే మనదేశంలోనే బైబిలు ఎంతో క్షుణ్ణంగా ధ్యానించి అనేక క్రొత్త క్రొత్త విషయాలు ప్రంచానికే తెలియజేయువారుంటే విదేశీయులు వచ్చి మనకు నేర్పేది ఏమిటని మన పండితుల ప్రశ్న. ఆంధ్రావరకే తీసుకోండి. ప్రతి వీధికి ఒక బైబిలు పరిశోధకుడు కనబడ్తాడని చెబుతున్నారు.

**విదేశీ బోధకుల సహవాసం గల కొన్ని మినిస్ట్రీల అధిపతులుగా చెప్పబడుతున్నవారు**

- క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీస్, సరోజినిదేవదాస్, విశాఖ
- ఎవంజి ఇండియా ఇంటర్నేషనల్, అరుణ్‌కుమార్ మహంతి,విశాఖ
- లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్, పి.యేసుపాదం, విశాఖ
- క్రిస్టియన్ లైఫ్ సెంటర్ మినిస్ట్రీస్, సుధీర్ కె.మహంతి, విశాఖ
- యుసిఐఎం, కె.ఆర్.సింగ్, విశాఖ
- న్యూ కవనెంట్, ఎం.ఎ.పాల్, విశాఖ
- జీసస్ హీల్స్ మినిస్ట్రీస్, డా॥లూక్, విశాఖ
- గుడ్‌న్యూస్ ఫెలోషిప్ మినిస్ట్రీస్, థియోడర్ వెస్లీ, విశాఖ
- హార్వెస్ట్ మినిస్ట్రీస్- ప్రసన్నకుమార్ (విశాఖ- అనకాపల్లి)
- గ్రేస్‌బాప్టిస్ట్ టెంపుల్/డా॥జోసెఫ్ స్కూల్: పాల్‌విక్టర్ (విశాఖ)
- ఇన్ జీసస్ నేమ్ : సంగీతరావు (విశాఖ వరకు)
- క్రీస్తుసంఘం (సత్యవాణి) - జాషువా గూటం (కాకినాడ)
- క్రీస్తుసంఘం పేరున సేవ .... నెహెమ్యా గూటం (కాకినాడ),
- బొంతు ధనరాజ్ (అమలాపురం), పాల్‌రాజ్ (చీపురుపల్లి),
- ఆర్.సి.హెచ్. సద్గుణరావు (శ్రీకాకుళం)
- యుసిఐఎం - జీవన్‌రాయ్ (కొండల అగ్రహారం)
- ట్రూ గాస్పల్ ఫెలోషిప్, జె.పి.ఆర్.పట్నాయక్, సబ్బవరం, విశాఖ

**మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి**

**మీ మాట- మా మాట**

'పాఠకులపేజీ' కోసం మీ ఉత్తరాలకై వేచి యున్నాం.

'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించండి!
చందాదారులై ప్రోత్సహించండి !!
ప్రకటనలిచ్చి సహకరించండి!

ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588

RNI APTEL/2006/17980



## అత్తిలి సేవకుల సదస్సులో ప్రసంగించిన


# బిషప్ డా॥ కె.జాన్‌పీటర్

### ఫౌండర్ & డైరెక్టర్

### యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యుపిఎఫ్) గ్రేటర్ విశాఖ



తణుకు, క్రైస్తవనాడు ప్రతినిధి : తణుకు దరినున్న అత్తిలి నందు బ్రదర్ దాసి నెహ్రూ (ఎంపిపి, అత్తిలిమండలం) దైవసేవకుల సదస్సు 16-4-207న ఏర్పాటుచేశారు. సదస్సుకు ముఖ్య ప్రసంగీకులుగా బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ఆహ్వానించబడ్డారు. ఆయన తన యుపిఎఫ్ టీమంతటితో వెళ్లి అచ్చట నున్న సేవకులకు మాదిరి చూపించారు.



బ్రదర్ దాసి నెహ్రూ

సమయాన్ని ఖచ్చితంగా పాటించుటకు అధిక ప్రాముఖ్యతను ఇస్తానని సదస్సులో జాన్‌పీటర్ చెప్పారు. ఆ విధంగానే సదస్సుకు సమయాన్ని ఖచ్చితంగా పాటిస్తూ వచ్చారు. ఆయన మాటలెట్టివో చేతలును అట్టివేనని కూడిన సేవకులందరికి దీన్ని బట్టియే సగం అర్థమయిందని చెప్పుకుంటున్నారు. పరిసర ప్రాంతాల కాపరులందరు పాల్గొని సదస్సును దిగ్విజయంగా జరుగునట్లు చేశారు. సదస్సును ఏర్పరచిన విధానం, చేసిన ఏర్పాట్లు ఎంపిపి దాసి నెహ్రూ రాజకీయ అనుభవానికి నిదర్శనంగా నిలిచింది. దైవసేవకులు అంతమంది కూడుకున్న సదస్సు ఈ మధ్యకాలంలో మరెక్కడను జరిగినట్లు తెలియుట లేదు. దైవసేవకులు అందరూ కూడి ప్రార్థించునట్లు చేసిన దాసి నెహ్రూ ఎంతైనా అభినందనీయులు. ఆ విధంగా తన ప్రాంతానికి దేవుని ఆశీర్వాదాలు తీసుకొచ్చారని అందరూ భావించారు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ఎక్కడ కాలు పెడితే అక్కడ అభివృద్ధే అనే నానుడి బహుబలంగా వినబడుతుంది. ఏదైతేనేం ఆ ప్రాంతం అభివృద్ధి జరుగుట ఎందరికో ఆశీర్వాద కారణమవుతుందనుటలో మనకెటువంటి సందేహమును ఉండరాదు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ప్రసంగిస్తూ తొలిపలుకుతోనే కూడిన దైవసేవకులందరిని ఆశ్చర్యచకితులను చేశారని చెప్పుకుని వారందరును సంతోషిస్తున్నారు. అదేదనగా దైవసేవకులంటే సామాన్య విషయం కాదని, వారే అందరికంటే గొప్పవారని, అనేకులను దైవత్వంలోనికి నడుపు మాదిరి చూపువారని చెప్పారు. లోకంలో క్రీస్తుకు మాదిరికరంగా జీవించువారని చెప్పారు. అంతటి ఉన్నత స్థితిలో ఆలోచనలు కలిగి దైవసేవకులుండాలని హితవు పలికారు. సేవకులు ఆలాగున జీవిస్తే వారిని చూచి లోకం ఆశ్చర్యపడుతుందని తద్వారా వారు క్రీస్తునెరుగుటకు ఇష్టపడుట బహుసులభమని చెప్పారు. దైవసేవకులు ఏ గ్రామంలో ఉంటే ఆ గ్రామం ఆశీర్వదించబడుతుందని దానికి కారణం వారు చేయు సువార్త మరియు ప్రార్థనలేయని చెప్పారు. అంత గొప్పగా ఉండవలసిన సేవకులు కొందరు కొన్ని చోట్ల తప్పిపోయి తమను తాము హీనపరచుకొనునట్లు ప్రవర్తిస్తున్నారని తెలుస్తుందని, అదెంతమాత్రం హర్షించదగిన పరిణామం కాదని హితవు చెప్పారు. సేవకులు నిరంతరం ధ్యానించవలసింది వాక్యమేనని, ఆ వాక్యమే వారున్న ప్రాంతానికి వెలుగిచ్చేదని చెప్పారు. దైవసేవకులు నడిచి వెళ్తుంటే వారిని చూసినవారు వారిలోనున్న క్రీస్తును చూడగలగాలన్నారు. అట్టి భాగ్యము సేవకులకు మాత్రమే ఉంటుందని చెప్పారు. దేవుని సువార్త ప్రకటనలో సేవకులందరు ఐక్యతతో ఉంటే మనమున్న ప్రతిచోటు ఆశీర్వదించబడుతుందని చెప్పారు.తద్వారా క్రీస్తు మహిమను లోకం చూస్తుందని చెప్పారు. మనకట్టి భాగ్యాన్నిచ్చిన క్రీస్తును అనుక్షణం స్మరిస్తూ సాగడమే క్రైస్తవ లక్షణమని చెప్పారు. లోకంలో మనమెంత గొప్పవారమని గానీ, మన సంఘమెంత గొప్పదని కానీ చూడరాదని హితవు పలికారు.




బిషప్ డా॥కె.జాన్‌పీటర్‌ను సన్మానిస్తున్న సేవకులు

మనగొప్పలు, మన సంఘమెంబర్‌షిప్పులు వరలోకం మనకివ్వవని ఖండితంగా పలికారు. దైవసేవకులు ఎల్లప్పుడు ప్రభువు పని మాత్రమే కలిగివుండాలని గుర్తుచేశారు. అప్పుడే మన జీవితాలు బహుగా ఫలిస్తాయని చెప్పారు. దైవసేవకులు లోకంలో ఎంత బలమైన వారో సంపూర్ణంగా ఆయన వివరించిన విధానం అక్కడ కూడిన సేవకులను ఒకింత ఆశ్చర్యచకితులను చేసింది. వారందరూ ప్రసంగం పూర్తయిన తరువాత దైవసేవకులను ఇంత గొప్పగా చూపించి మాట్లాడిన వారిని మేము ఇంతవరకూ చూడనేలేదని చెప్పుకున్నారు. ఎందుకనగా సేవకులసదస్సులలో బోధించుటకు వచ్చువారెప్పుడును వారి వారి గొప్పలను చెప్తూ మమ్మల్ని ఏమీ తెలియనివారిగా మాట్లాడుటే అధికంగా జరుగుతుందని చెప్పి బాధపడ్డారు. ఆర్థికంగా మాలో కొందరు బలంగా లేని మాట వాస్తవమే గానీ ఆధ్యాత్మికంగా బలవంతులమేని చెప్తూ బిషప్ డా॥కె.జాన్‌పీటర్‌ను మేము ఎప్పటికిని గుర్తుంచుకుంటామని ఆనందం నిండిన హృదయంతో వారందరును ఏకగ్రీవంగా పలికారు.

అవునుమరి! దైవసేవకులను దైవసేవకులనుగా చూచువారు బహు తక్కువగానే ఉన్నారంటున్నారు. ఇంతకు మునుపెన్నడును తమను గౌరవిస్తూ మాట్లాడిన వారిని వారు చూసుండకపోవచ్చునని దీన్ని బట్టి తెలుస్తుంది. వారి మాటల్లో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ తమ ఊరివారయితే బాగుండును. ఎల్లప్పుడును ఆయన మాటలు విను భాగ్యం మాకుండేదని ఆశపడ్డారు. దూరంగా వున్నవారి ఆలోచనలు అలా ఉంటే ఆయన దగ్గర నిత్యము వున్న వారి ఆలోచనలెలా ఉన్నాయో దేవునికే ఎరుక!

అత్యంత ఆశ్చర్యకరరీతిలో దైవసేవకుల సదస్సు జరిపించిన దాసి నెహ్రూ ఎంతైనా అభినందనీయులని మరొక్కమారు తెలియజేస్తున్నాం. ఎందుకంటే బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్‌ను గూర్చి విని వారిని తమ ఊరిలో ప్రసంగించుటకు పట్టుబట్టి తీసుకెళ్లి జరిపించారు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్ వారి ప్రాంతానికి వస్తేనే చాలు దైవసేవకులు ఆశీర్వదించబడతారని తద్వారా ఊరు దీవించబడుతుందని, ఇది దేవుడు యుపిఎఫ్ వారికిచ్చిన కృపని భావించి ఒంటిచేత్తో యేసుక్రీస్తు కృపతో ఘనంగా సదస్సు నిర్వహించిన దాసి నెహ్రూ ఎంతైనా అభినందనీయులని అక్కడున్న వారందరు సంతోషంగా చెప్తున్నారు. ప్రభువైన యేసుక్రీస్తు ఆంధ్రా అంతటా తనసేవ కొరకును నిష్కల్మష హృదయమున్న బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ మరియు యు.పి.ఎఫ్. కొరకును అటువంటి వారిని మరెందరినో లేవనెత్తాలని ప్రార్థిద్దాము.

---

**అనకాపల్లి దరి పాటిపల్లి గ్రామంలో**

# 25-4-2007న హోప్ చర్చిని ప్రతిష్ఠించిన బిషప్ డా॥ కె.జాన్‌పీటర్




పాటిపల్లిలో హోప్ చర్చ్
కాపరి లూకానంద్

అనకాపల్లి, క్రైస్తవనాడు ప్రతినిధి : పాస్టర్ లూకానంద్ ఆధ్వర్యంలో నడిపింపబడు విశ్వాసుల కొరకు అత్యంత సుందరంగా హోప్ చర్చిని యుపిఎఫ్ వారు నిర్మించి ప్రతిష్ఠించారు. చర్చిని పాటిపల్లి గ్రామంలో ఒక చివరగా నిర్మించినను విశాలమైన స్థలంలో సంఘావసరాలకు అనుగుణంగా నిర్మించారు. ప్రతిష్ఠతా కార్యక్రమంలో పాల్గొని ప్రతిష్ఠించిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్, యుపిఎఫ్ వారు ఎంతైనా అభినందనీయులు. మందిర నిర్మాణంతో పాస్టర్ లూకానంద్‌కు ఆత్మలను సంపాదించుటలో మరెక్కువ బాధ్యత పెరిగింది. మందిరాలను నిర్మించుటలో మధ్యవర్తుల పాత్రను గూర్చి ఈ మందిరం ఆలోచింపజేసింది. ప్రసంగ సమయానికి కరెంటు లేదు. పవర్‌కట్ ఉందని తెలిసి అశ్రద్ధ వహించనట్లు కనబడుతుంది. కాపరులు ప్రతి విషయం ఎంతో జాగరూకతతో గమనించుకోవాలి. <u>మందిరానికి సంబంధించిన మంచైనా, చెడైనా ప్రభువుకే ఆపాదించబడుతుందని గుర్తెరగాలి. యుపిఎఫ్‌కు ఏ లోటూ లేకున్ననూ మధ్యవర్తుల అశ్రద్ధ లోటును ఎత్తిచూపుట మంచి పరిణామం కాదు.</u> మధ్యవర్తులేమైనా సామాన్యులా అంటే కాదు వారు మునుపు రాజకీయాలలో అపారమైన అనుభవం కలవారేనని అక్కడందరూ చెప్పుకుంటున్నారు. అనకాపల్లి హైవే రోడ్డునందు కనీసం ఒక బ్యానరును వచ్చు వారికి మార్గం తెలియజేయుటకు కట్టలేదని తెలుస్తుంది. త్రోవ తెలియక మందిరానికి హైవేలో వచ్చువారు తికమకలు పడ్డామని అక్కడ చెప్తున్నారు. మందిర ప్రతిష్ఠ కార్యక్రమంలో వినిపించు వాక్యం సువార్తగా ఆ పరిసర ప్రాంతాలకు వినబడుట చెప్పువారికి, విన్నవారికి ఆశీర్వాదాలను ఇస్తుంది. అలా వినబడాలంటే మైకు, కరెంటు ఉండాలి. రాష్ట్రంలో పవర్‌కట్‌ఉంది కాబట్టి జనరేటర్‌ను సమయానికి ఉంచనందుకు బిషప్ డా॥కె.జాన్‌పీటర్ తమ వారికి ఇకపై ఆవిధంగా జరగకుండా ఉండాలని హితబోధ చేశారు. ఇది ఆయన విజ్ఞతకు దర్పణం పడుతోందనిపించింది.

బ్రతుకుతెరువు కొరకును, మందిర నిర్మాణాల కొరకును కాపరులెన్ని జాగ్రత్తలు తీసుకుంటున్ననూ సువార్త తెలియనివారికి సువార్త వినిపిస్తేనే క్రీస్తుకు మహిమ. యేసుక్రీస్తు ఆజ్ఞను గౌరవించి మహిమపరచినట్లని విజ్ఞులు చెప్తుంటారు.

ఇందునుబట్టి మందిరం విషయంలో చూపించిన శ్రద్ధ ప్రభువు వాక్యం వినిపించుటలో ఉండాలని గుర్తెరగాలి. ఇకపైనైనా మధ్యవర్తుల ప్రమేయాన్ని యుపిఎఫ్ వారు క్షుణ్ణంగా పరిశీలిస్తే ఇటువంటి సంఘటనలు పునరావృతం కావని అనేకులు అభిప్రాయపడ్డారు. దేవుని ప్రేమను బట్టి సహకారమందించుటకు బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు వారి కుటుంబం సిద్ధమే! పొందుటకు ఇష్టపడువారు ఏవిధంగా హృదయాలోచనలు కలిగియున్నారో సరిచూసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని కూడిన వారందరూ చర్చించుకుంటున్నారు. ప్రభువుమనందరకును తన సేవకు తగిన విధంగా సహాయమందించి కృపను దయచేయును గాక! ఆమెన్.



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20